# హుద్ హుద్ తీర్మానము

ఉత్తరాంధ్రలో కనీవిని ఎరుగని రీతిలో విరుచుకుపడిన హుద్ హుద్ తుఫాను విధ్వంసంలో భాదిత ప్రజానీకం చూపిన మనోనిబ్బరానికి, ఆత్మస్థైర్యానికి శాసనసభ అభినందనలు తెలియజేస్తుంది. సహాయ పునరావాస చర్యలలో చురుకుగా పాల్గొని, ప్రాణ నష్టాన్ని తగ్గించి, ప్రజలకు అండగా ఉన్న ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు. అందరికంటే ముందుగా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయ, పునరావాస చర్యలను ముందుండి నడిపించిన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. బాధితులకు అండగా ఉండేందుకు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య వర్గాలు, ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా మిత్రులు, చలనచిత్ర కళాకారులు, మానవతా దృక్పథంతో  ఆర్థిక సహాయం  అందించిన వారందరికీ కృతజ్ఞతలు. తుఫాను భీభత్సం సమాచారం అందిన వెంటనే స్పందించి, తక్షణమే సందర్శించి, కేంద్ర బృందాన్ని పంపిన ప్రధానమంత్రి గారికి, కేంద్ర ప్రభుత్వానికి, తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర బృంద సభ్యులకు ధన్యవాదాలు. సహాయ పునరావాస చర్యలలో తోడ్పాటు అందించిన ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో మళ్ళీ యధాతధ పరిస్థితులు నెలకొల్పేందుకు, అభివృధి సాధించేందుకు, “జాతీయ విపత్తు”గా ప్రకటించి పూర్తి తోడ్పాటును అందించాలని కేంద్ర పభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ శాసనసభ తీర్మానం చేస్తోంది.